తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
26 మార్చి 2024
పేజీలు : 08

# ఏజెన్సీపై క్యాన్సర్ పడగ



- పెరిగిన ప్లాస్టిక్ ముంచుకొస్తున్న మృత్యువు
- 10లో 6 వంతు క్యాన్సర్ బారిన పడే అవకాశం

**అడవి బిడ్డల పాలిటి శాపంగా మారనున్న క్యాన్సర్...పచ్చని గ్రామీణ ప్రాంతం లో క్యాన్సర్ మహమ్మారి...ఒకటి ఒకటిగా పెరుగుతున్న క్యాన్సర్ కేసులు. మహబూబాద్ జిల్లా ఉమ్మడి కొత్తగూడ మండల వ్యాప్తంగా చేప కింద నీరులో వ్యాపిస్తున్న క్యాన్సర్ మహమ్మారి...మరో మూడు సంవత్సరాలలో విపరీతమైన కేసులు పెరిగే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుంది.ఇప్పటికే భారీ సంఖ్యలో గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ బారిన పడి బాధపడుతున్న వ్యక్తులు.**

*– కొత్తగూడ, మార్చి 25 (జనంసాక్షి) :* మన దేశం లో 10మందిలో సుమారు 6మంది వ్యక్తులు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉంది.అందులో ఇద్దరు వ్యక్తులు క్యాన్సర్ తో చనిపోవడం జరుగుతుందని తాజా గణాంకాలు తెలుపుతున్నాయి.ఈ క్యాన్సర్ ను ఖరీదైన రోగంగా సైతం పిలుస్తారు.ప్లాస్టిక్ వాడకం పెరిగిపోవడంతో క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయని తెలుస్తుంది.అసలు ఈ క్యాన్సర్ ఏందీ ఎలా వస్తుంది.దీనికి గల కారణాలేంటి...మానవ శరీరంలో ఉన్నటువంటి లక్షల కణాల్లో శరీర బాగాల్లో ఎక్కడైనా రావచ్చు.మన శరీరం పెంచి పోషించే రోగాలలో ప్రధానమైన వ్యాధి క్యాన్సర్ గా చెప్పవచ్చు.మానవ శరీరంలో ఉన్నటువంటి కణాలు విడిపోయిన సందర్భంలో కణాలు మరణిస్తాయి.అలా మరణించకుండా జీవించే కణం ఒక క్యాన్సర్ కణం గా తయారవుతుంది.ఇలాంటి కణం దినదిన అభివృద్ధిగా మానవ శరీరంలో పెరుగుతూ ఆ యొక్క కణానికి కావలసిన రక్త ప్రసన్నను నేరుగా తీసుకోవడం జరుగుతుంది.క్యాన్సర్ లో స్వల్పకాలిక,దీర్ఘకాలిక రకాల క్యాన్సర్స్.మొదటి రకం క్యాన్సర్ శరీర బాగాలపై కంతులుగా ఉండే క్యాన్సర్ ఇలాంటి క్యాన్సర్కు భయపడాల్సిన అవసరం లేదు.నేరుగా డాక్టర్ను సంప్రదిస్తే సరిపోతుంది.ప్రమాదకరమైన రెండో రకమైన క్యాన్సర్ శరీర భాగాలపై కంతులు విజృంభిస్తూ అవయవాల పనితనాన్ని తగ్గిస్తూ రక్తప్రసరణలో గడ్డలుగా పేరుకుని అవయవాలను దెబ్బతీస్తూ ఉంటుంది.ముఖ్యంగా క్యాన్సర్ రావడానికి నకిలీ వ్యవస్థ,ప్లాస్టిక్ నిషేశిత వస్తువులు ఏజెన్సీ గ్రామీణ ప్రాంతంలో విపరీతంగా పెరిగిన కారణంగా పెరుగుతున్న కేసులు...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం: డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ సుమారుగా 18 కేసులు నమోదనట్లుగా తెలిపారు.అశ్రద్ధ చేయకుండా క్యాన్సర్ గుర్తించినట్లయితే భయపడాల్సిన అవసరం లేదు.మొదటి స్టేజిలో గుర్తించినట్లయితే క్యాన్సర్ ను జయించవచ్చని పూర్తి గా ప్రాణాపాయం నుండి బయటపడే అవకాశం ఉంటుందని అన్నారు.మంచి ఆహారం,ప్రతి రోజు మందులు తీసుకోవడం ద్వారా రోగి కోలుకొనే అవకాశం ఉందని అన్నారు.ఎలాంటి చిన్న అనుమానం ఉన్న ప్రతి ఒక్కరు పరీక్షలు చేసుకోవడం ద్వారా మొదటి దఫలోనే గుర్తించవచ్చని అన్నారు.ఎలాంటి అవసరం ఉన్న నేరుగా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.మొదటి దశ,రెండవ దశ,మూడో దశలో ఉన్నప్పుడు క్యాన్సర్ ను కంట్రోల్ చేయడంలో సపలం కావచ్చు.నాలుగోవ దశకు మానవ శరీరంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క భాగానికి క్యాన్సర్ చేరుకుని మరణాలు సంభవించే అవకాశం ఉంటుంది.ఈ యొక్క నాలుగో స్టేజిని ప్రమాదకరమైనదిగా చెప్పవచ్చు.ఏజెన్సీ ప్రాంతంలో యువత చెడు అలవాటులకు బానిసై ధూమపానం(పొగ ),గుట్కా,తంబాకు వంటి మత్తు పదార్థాలు సేవించడం ద్వారా నోటి క్యాన్సర్ పేగు క్యాన్సర్ ఊపిరితిత్తుల క్యాన్సర్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు.చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండటం వల్ల వచ్చే క్యాన్సర్ ముప్పు నుండి తప్పించుకోవచ్చని అన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని తెలిపారు.

# కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి

- రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వండి
- రైతులకు రెండు లక్షల రుణమాఫీ చెయ్యండి ఉచిత ఇసుక అవసరమా?
- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాడి రామరాజు



**ఏటూరునాగారం, మార్చి 25(జనంసాక్షి) :** కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి నడుస్తున్నారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాడి రామరాజు అన్నారు. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ జాడి రామరాజు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సమిష్టి గా అభివృద్ధి చేస్తూనే అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం కోసం అనేక హామీలు ఇచ్చి నేడు హామీలను నెరవేర్చకుండా రైతులకు గిట్టుబాటు ధర లేక కరెంటు, నీళ్లు లేక 20 లక్షల ఎకరాలు పంటపొలాలు ఎండి పోయి తెచ్చిన అప్పులు కట్టలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే మీరు ఇల్లు కట్టుకుంటే ఉచితంగా ఇసుక పట్టు కెళ్ళి ఇల్లు కట్టుకోవచ్చని చెప్పడం చూస్తుంటే చెప్పుకోనిపోతే పట్టుకొని తన్నినట్టు ఉన్నదని అన్నారు. పిసిసి అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా 1500 వృద్ధాప పింఛన్ 400 వికలాంగుల పింఛన్ 4000 నిరుద్యోగ భృతి 4000 ఎప్పటినుండి ఇస్తారో చెప్పడం లేదు గాని, ఇల్లు కట్టుకున్న వారికి ఇసుక ఫ్రీ అనగానే ఫోటోలకు దండలేసి నాటి ప్రభుత్వ విధానాన్ని నేడు కూడా రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేస్తున్నారని అన్నారు. కానీ రైతులకు నీళ్లు ఇవ్వక పంటలు ఎండిపోయి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక చేసిన అప్పులు తీర్చలేక మూడు నెలల్లోనే 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆత్మహత్య చేసికున్న రైతుల్ని ఎందుకు పరామర్శించలేకపోతున్నారో చెప్పాలని అన్నారు. అదేవిధంగా 20 లక్షల ఎకరాలు నీళ్లు లేక పంటలు ఎండిపోయాయని అన్నారు. ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న రైతులకు ఉచిత ఇసుక ఇవ్వమని రైతులు ఏమైనా అడిగారా అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోకూడదని భారతీయ జనతా పార్టీ కిషోర్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ జాడి రామరాజు నేత అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గండపిల్లి సత్యం, వావిలాల జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి కర్ణ సంపత్, యువ మోర్చా అధ్యక్షులు చక్రవర్తి, కిషన్ మోర్చా అధ్యక్షులు ఎలకపల్లి శ్రీనివాస్, కిషన్ మోర్చా మాజీ అధ్యక్షులు ఎలంధర్ రెడ్డి, కన్నాయిగూడెం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైన్ షాప్ ముందు వీరంగం

పెద్దవంగర మర్చి 25(జనం సాక్షి ) మద్యం మత్తులో బీరు సీసాలతో తలలు పలగొట్టుకొన్న సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలోని వైన్ షాప్ వద్ద బీరు సీసాతో అందులో పని చేసే వర్కర్లు బీరు సీసాతో కొట్టుకొని ప్రాణాల మీదికి తెచ్చుకున్నారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన వ్యక్తి,తొర్రూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఇద్దరూ వైన్ షాప్ లో పని చేస్తున్నారు. వీరిద్దరికీ మధ్య హెూలీ పండగ రోజున వైన్ షాపులో పనిచేస్తుండగా ఒకరిపై ఒకరు మాటలు దాడి చేసుకున్నారు. మాట మాట పెరిగి గొడవకు దారితీసింది ఒకరినొకరు బీరు సీసాలతో కొట్టుకున్నారు. ఒకరికి బలమైన గాయం తగలడంతో తీవ్రత స్వరం జరిగింది. దీనితో గమనించిన వైన్ షాపు నిర్వాహకులు తొర్రూర్ లోని ఓ ప్రవేట్ దావకానకు చికిత్స నిమిత్తం తరలించారు .

# నేటి నుండి శ్రీ నాగులమ్మ తల్లి (సుంకు పండగ) జాతర ప్రారంభం



**మంగపేట మార్చి25(జనంసాక్షి) :** నేటి నుండి శ్రీ నాగులమ్మ తల్లి (సుంకుపండగ) మినీ జాతర ప్రారంభం అవుతుందని శ్రీ నాగులమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ బాడిషా రామకృష్ణ స్వామీజీ తెలిపారు.రాజుపేట కేంద్రంలోని వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఆదివాసీ సంప్రదాయ బద్ధంగా "సుంకు పండగ" ను మార్చి26 నుండి మార్చి 29 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.ప్రతీ యేట పాల్గుణ శుద్ధ పౌర్ణమి ఉన్న వారంలో మహా జాతర ,సుంకు పండగలను ప్రతి రెండేళ్ల కోసారి జరుపుకోవడం ఆనవాయితీగా వొస్తుంది.ఈ సందర్భంగా రామకృష్ణ స్వామీజీ మాట్లాడుతూ మార్చి 26 మంగళవారం మండే మెలుగుట పూజలతో ప్రారంభవుతుందని,మార్చి 27 బుధవారం అమ్మవారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, మార్చి 28 గురువారం గోదావరి పుణ్యస్నానాలు, అదే రోజు రాత్రి 11.45 గంటలకు సుంకు పండగ నిర్వహించి,అమ్మవారి ఏల్పుల యొక్క డాలు గుడ్డ చరిత్ర ను కోయ పూజారులచే ఆర్తి బిడ్డల డోలు వాయిద్యాల నడుమవివరించడం జరుగుతుందని,శుక్రవారం అమ్మవారి ఊరేగింపు తో సుంకు పండగ ఉత్సవం ముగుసుతుందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు ఆద్యంతం ఆదివాసీ పూజారులు,వడ్డెలు సమక్షంలో జరుగుతుందని, సుంకు పండగకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

## హెూలీ శుభాకాంక్షలు : యశస్విని రెడ్డి



**తొర్రూరు టౌన్, మార్చి 25 (జనం సాక్షి) :** తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెూలీ సంబరాలు.. సరదాగా రంగులు పూసుకుని కుటుంబ సభ్యులతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హెూలీ జరుపుకున్నారు. పట్టణంలోని మహిళలతో, నాయకులతో హెూలీ సంబరాలు జరుపుకుని అత్తాకోడళ్లు శుభాకాంక్షలు తెలిపారు.

## పాలకుర్తిలో ఘనంగా హెూలీ వేడుకలు



**పాలకుర్తి, మార్చి 25 (జనంసాక్షి) :** మండల కేంద్రం తోపాటు మండలం లోని అన్ని గ్రామాల్లో హెూలీ పండుగను పురస్కరిం చుకొని చిన్నారులు, పెద్దలు, యువకులు, మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు, మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్నకుమార్ పోలీస్ సిబ్బంది జర్నలిస్టులు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ వేడుకలను సంబరాలను జరుపుకున్నారు.

## బెల్టు షాపులలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

**నెరడిగొండ, మార్చి25 (జనంసాక్షి) :** ఎన్నికలకు విరుద్ధంగా బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. సోమవారం రోజున మండలంలోని పలు ప్రాంతాల్లోని దాబా హెూటల్లో ఆయా కిరాణా షాపులను స్థానిక ఎస్ఐ పోలీసులు తనిఖీ చేశారు.ఇందులో భాగంగా కొర్టికల్ యూపి దాబా హెూటల్లో 11క్వాటర్ మద్యం బాటిళ్లు విలువ రూ.1350 కలదు.అదే కొర్టికల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కిరాణా దుకాణంలో రూ.1590 రూపాయలు విలువ చేసే13 క్వాటర్ బాటిళ్లు పట్టుబడ్డాయని బాధితులపై విచారణ జరిపి కేసు నమోదు చేయనున్నామని ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కు విరుద్ధంగా మద్యం అమ్మితే కట్టిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి హుండీ లెక్కింపు

**మంగపేట మార్చి25 (జనంసాక్షి) :** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారికి భక్తులు స్వామి సమర్పించిన కానుకలు మొక్కుబడి హుండి లు 27-03-2024 బుధవారం ఉదయం 10.00 లకు లెక్కింపు నిర్వహించబడు తుంది అని సోమవారం మల్లూరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# హెూలీ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు



**ఏటూరునాగారం, మార్చి 25(జనంసాక్షి) :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ములుగు జిల్లా, ఏటూరునాగారం మండల కేంద్రంలోని పోలీస్ శాఖ ఏఎస్పీ గితే మహేష్ బాబా సాహెబ్, సిఐ రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్ పోలీస్ శాఖ అధికారులతో మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ సిబ్బందితో హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సాహంగా, ఆనందంగా హెూలీ పండగ సంబరాలు రంగులు చల్లుతూ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, డాక్టర్ వరప్రసాద్, ఉపాధ్యాయులు మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్, మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బందారి లక్కీ, నెగరికంటి ముఖేష్, సర్వ సాయి, పాలాబోయిన గోపాల్, కూరపాటి వేణు, పెద్ది రాజబాబు, మీడియా మిత్రులు నూక ప్రభాకర్, వెంకటేశ్వర్లు, చిదురాల వాసు, బట్టు గోపి, శేఖర్, సాయిని శ్రీనివాస్, రాజేష్, మాదరి సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ- ఒకరు మృతి



**చిట్యాల మార్చి 25 (జనంసాక్షి) :** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని జడల్ పేట శివారు భీష్మ నగర్ గ్రామంలో హెూలీ పండుగలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన బొట్ల రమేష్(38) సోమవారం ఘనపూర్ మండలం వీరయ్య పల్లి తన అత్తగారి ఇంటి నుండి, ఇంటికి తిరిగి వస్తుండగా చెల్పూరు గ్రామంలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలు కాగా అతనిని 108 లో ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య అనూష ఒక కుమారుడు ఒక కుమార్తె కలదు.

## పోలీస్ కమిషనర్ దంపతులకు ప్రత్యేక పూజలు



**మహాదేవపూర్ మార్చి 25 (జనం సాక్షి) :** రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసు దంపతులు కుటుంబ సమేతంగా కాళేశ్వరం ఆలయం లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద పండితులు ఆలయం మర్యాదలతో స్వాగతంపల్లికారు. స్వామి కార్యాలయంలో అభిషేకాలు అర్చనలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామగుండం పోలీస్ కమిషనర్ దంపతులకు స్వామి వారి శేష వస్త్రాములతో పాటు వేద ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు కాళేశ్వరం ఎస్సై భవాని సేన ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమారస్వామికి పితృవియోగం

- **మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**పాలకుర్తి, మార్చి 25 (జనం సాక్షి) :** మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పాలకుర్తి మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి తండ్రి గిరగాని పిచ్చయ్య (72) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు, ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి, శ్రద్ధాంజలి ఘటించి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు, అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు, పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల, కొడకండ్ల, మండలాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, సురేష్ నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీలు కారు పోతుల శ్రీనివాస్, గద్దం యాక సోమయ్య, మాజీ సర్పంచులు భూమా రంగయ్య, వీరమనేని య కాంతారావు, మాచర్ల పుల్లయ్య, నలమాస రమేష్, పులి గణేష్, సలేంద్ర శ్రీనివాస్, నియోజకవర్గ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు,

## 28న బుగులు వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 25 (జనం సాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి ఆలయము హుండీలను ఈ నెల 28 న గురువారము రోజున ఉదయము 10-30 నిమిషాలకు హుండీల ను, దేవాదాయ ధర్మాదాయ శాఖ, పర్యవేక్షకులు పర్యవేక్షణలో విప్పి లెక్కించుటకు నిర్ణయించడం జరిగిందని కార్యనిర్వహ ణాధికారి బి.లక్ష్మీప్రసన్న , ఆలయ ఉత్సవకమిటీ చైర్మన్ యాదవ రెడ్డి, సభ్యులు అర్చకులు బి రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తెలిపారు.

# కుంటలో వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

## చైర్మన్ రాజురా సత్యం



**ఖానాపూర్ మార్చి 25 (జనంసాక్షి)**పట్టణంలోని శాంతినగర్ కాలనీ బొడ్డోని కుంటలో వ్యర్థాలు కానీ చెత్తాచెదారం కాని వేస్తే మున్సిపాలిటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకు ంటామని చైర్మన్ రాజురా సత్యం అన్నారు. సోమవారం బొడ్డోని కుంటను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలనీవాసులు డ్రైనేజీ మురికి నీరు కుంటలో చేరి నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుందని వాపోతున్నారని, ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మురికి నీరు కుంటలోకి రాకుండా వేరే దిశకు మళ్ళిస్తామని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. కుంట ను సందర్శించిన వారిలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తో పాటు వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ కుర్మ శ్రీనివాస్, నాయకులు పరిమి సురేష్, షబ్బీర్ పాషా, జన్నారపు శంకర్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా హెూలీ



**బెల్లంపల్లి, మార్చి 25, (జనంసాక్షి)** :బెలల్లంపల్లి నియోజకవర్గంలో సోమవారం హెూలీ వేడుకలు ఘనంగా జరిపారు. రంగులను చల్లి ఆనందోత్సలా మధ్య హెూలీ రంగోలి అంటూ చిన్న పిల్లలు, యువకులు, యువతులు, పెద్దలు, కుల మతాలకు అతీతంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు రంగులు చల్లుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాముని పౌర్ణమి అనంతరం హెూలీ అన్ని వర్గాలకు ఆనందాలను ఇచ్చింది.

## వరంగల్ నగరంలో హెూలీ సంబరాలు



**వరంగల్ ఈస్ట్, మార్చి 25 (జనం సాక్షి)** హెూలీ పర్వదినం సందర్భంగా వరంగల్ నగరంలోని అన్ని ప్రాంతాల్లో రంగుల హెూలేని పిల్లల నుంచి పెద్దల వరకు ఘనంగా నిర్వహించారు వాడవాడల సాంప్రదాయ బద్ధమైన టువంటి రంగులు చల్లుకుంటూ కేరింతల కొడు తూ ఆనందాలని పంచుకున్నారు అంతేకాకుండా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్ ఆధ్వర్యంలో మహిళలు పిల్లలు పెద్దలు డాన్సులు చేస్తూ తమ ఆనందాలని పంచుకున్నారు ప్రతి ఏటా పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఈ హెూలీ జాలీగా గడిపారు నగరంలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వీధులలో రంగులు చల్లుకుంటూ బైకుల మీద యువకులు వెళ్లడం కనిపించింది హెూలీ పర్వదినాన్ని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



**దేవరుప్పుల ,మార్చి 25( జనం సాక్షి)**: జనగామ జిల్లా దేవురుప్పల మండలం కడవెండి గ్రామంలో వానకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణమహెూత్సవం ఘనంగా జరిగాయి.ఈ కళ్యాణ మహెూత్సవంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ఞి ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవ్వగా కడవెండి గ్రామ ప్రజలు కోలాటాలు అడుతూ డప్పుసప్పుల్లతో ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారికి పట్టువస్త్రాలు తలంబ్రాలు అధికారకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, ఉన్నారు.

# పంటలు ఎండిపోతున్నాయి

### చెరువు కుంటలు నింపాలని మొండికుంట వద్ద రైతుల నిరసన



**బచ్చన్నపేట మార్చి 25 ( జనం సాక్షి)**పంటలు ఎండిపోతున్నాయని అందుకు నిరసనగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చిన్నరామన్ చెర్ల శివారు మొండికుంట స్టేజి వద్ద ఎండిన వారితో రైతు సంఘం ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన తెలిపారు. అనంతరం రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి కొత్త పల్లి బాల నరసయ్య మాట్లాడుతూ దేవాదుల కాలువల ద్వారా చెరువుకుంటల నింపి ఎండిపోతున్న రైతుల పంట పొలాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంవత్సరం మార్చి ఏప్రిల్ నెలలో కురిసిన వడగళ్ల వర్షానికి చిన్న రామన్ చర్ల గ్రామంలో వందలాది ఎకరాల పంట వడగళ్ల వర్షం పాలయిందని నష్ట పరిహారం అందిస్తామన్న గత ప్రభుత్వం రైతుల ఖాతాలు జమ చేయలేదని ఆవేదన వ్యక్తపరిచారు. నేటి ప్రభుత్వం అయినా స్పందించి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని రైతుబంధు వెంటనే రైతు ఖాతాలో వేయాలని, రుణమాఫీ రెండు లక్షల అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రామగళ్ళ అశోక్ ,బుర్రి సుధాకర్ , అన్నెబోయిన శ్రీనివాస్, అన్న బోయిన రాజు, గంధమాల మనోహర్, రేణిగుంట ఆంజనేయులు, రేణిగుంట వెంకటేశ్వర్లు, తురక పెళ్లి భాను, గుడికందుల నాగరాజు, గుడికందుల బాబు, తదితరులు పాల్గొన్నారు

# బయ్యారంలో ఆనందకేళి రంగోళి



హోలీ సంబరాల్లో బయ్యారం వాసులు

**బయ్యారం, మార్చి 25(జనంసాక్షి)**:రంగులతో ఆడకుంటూ ఆనందించే ఏకైక పండుగ హెూలీ .జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం.ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకునే పండుగ హెూలీ. ఇక మండలంలో సోమవారం హెూలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.హెూలీ పండుగ సందర్బంగా చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ఏ వాడ చూసినా అందరూ రంగులలో మునిగితేలారు.ఇక బయ్యారంలో ఎక్కడ చూసినా రహదారులన్నీ రంగుల మయమ య్యాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకున్నారు.చాలా మేరకు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రసాయన రంగులతో ఆడకుండా సేంద్రియ రంగులతో హెూలీ జరుపుకున్నార ు.యువతరం ఈ పండుగను స్నేహితులు, కుటుంబ సభ్యులతో రంగుల హరివిల్లుల్లో ఆటలతో ఘనంగా జరుపుకున్నారు.హెూలీ వేడుకల్లో ఇద్దరు చిన్నారులు రంగులు వేసుకుంటూ దిగిన ఫోటో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.చాలా మంది ఒకరికొకరు రంగులు వేసుకుని సెల్ఫీలు దిగుతూ తమ ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు.మండల కేంద్రంలోని పలువురు వ్యాపారస్తులు, మీడియా ప్రతినిధులు, కుల మతాలక తీతంగా రంగులు పులుముకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా 'జనంసాక్షి' ద్వారా అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా హెూలీసంబురాలు



**వరంగల్ బ్యూరో, మార్చి 25 (జనం సాక్షి)** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హెూలీ సంబురాలు ఘనంగా నిర్వహించుకున్నారు. హెూలీ పండుగను పురస్కరించుకోని ఉదయాన్నే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కల్సి ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూకు రంగులు రాయడంతో పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హెూలీ సంబురాలు ప్రారంభమయినాయి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సైతం అధికారులు ,సిబ్బందికి రంగులు పూసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది,మీడియా ప్రతినిధులు, సిబ్బంది సైతం ఎలాంటి బేధాలు లేకుండా నృత్యాలు చేసారు. అనంతరం ఈ సంబురాల్లో పాల్గొన్నవారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మిఠాయిలను అందజేసారు. ఈ వేడుకలను పురస్కరించుకోని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కుటుంబంల్లో సంతోషాలు, వెల్లువిరియాలని,ఈహెూలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు.ఈ వేడుకల్లో డిసిపిలు అబ్దుల్ బారి, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్‌తో పాటు, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన హెూలీ సంబురాలు

## హెూలీ వేడుకల్లో తోటివారితో కలిసి డ్యాన్సులు చేసిన ఎస్పీ

## కేరింతలు కొడుతూ సిబ్బంది ఎంకరేజ్ మెంట్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా సోమవారం హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. హెూలీ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామ గ్రామాన రంగులు చల్లుకుంటూ, ఒకరి నొకరు హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబురాలు చేసుకున్నారు. కొన్ని చోట్ల మహిళలు, పిల్లలు ప్రధాన రహదారుల్లో వాహనాలను ఆపి, బలవంతపు చందాలు వసూలు చేశారు. మరికొన్ని చోట్ల మహిళలు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. ఏడాదికోసారి సంప్రదాయబద్ధంగా జరుపుకునే హెూలీ పండుగను అన్ని వర్గాల ప్రజలు కన్నులపండువగా జరుపుకున్నారు. ముందుగా హెూలీని పురస్కరించుకుని ఉదయాన్నే ఒక సుహృద్భావ వాతావరణంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. మార్కెట్లో విరివిగా లభించే వివిధ రకాల రంగులను కొనుగోలు చేసి ఒకరిపై ఒకరు రంగులను చల్లుతూ, దొరకని వాళ్లని వెంబడించి మరీ రంగులను



చల్లారు. మరికొంతమంది ఇంకో అడుగు ముందుకేసి మొఖానికి మసిబొగ్గు, సిలిండర్ పూయడం, తలపై కోడిగుడ్లను పగలగొట్టడం చేశారు. ఉదయం నుంచి స్నేహితులు ఒకరొకరుగా జతకట్టి ఒక బృందంగా ఏర్పడి వాడవాడ, ఇంటింటికి వెళ్లి వారికి రంగు పూసి, హెూలీ శుభాకాంక్షలు చెప్పుకోవడం జరిగింది. కొందరు బ్యాండ్ మేళంతో ఊరేగింపుగా బైక్ ల మీద, కార్ల మీద షికార్లు చేశారు. దావత్ లాంటి కార్యక్రమాలను కూడా చేపట్టి ఎంజాయ్ చేశారు.

### హెూలీ వేడుకల్లో డ్యాన్సులు చేసిన ఎస్పీ

### సిబ్బంది కేరింతలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని పోలీసు కార్యాలయంలో హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎస్పీ కిరణ్ ఖరే పోలీసు అధికారులు, సిబ్బంది, పాత్రికేయులతో కలిసి రంగులు పూసుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుతూ సంబురాలు చేసుకున్నారు. కార్యాలయం ముందు ఏర్పాటు డీజే పాటల్లో ఎస్పీ డ్యాన్సులు చేయడం, సిబ్బంది కేరింతలు కొట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు రెండు గంటల పాటు పోలీసు అధికారులు, సిబ్బంది వేడుకలను జరుపుకుంటూ, డ్యాన్సులు చేస్తూ చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి ఎస్పీ కిరణ్ ఖరే హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని పేర్కొన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవని. ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. హెూలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు, సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని, హెూలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ ఏ. సంపత్ రావు, కాటారం డిఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం, చిట్యాల, మహాదేవ్ పూర్ సిఐలు నరేష్ కుమార్, నాగార్జునరావు, మల్లేష్, రాజేశ్వర్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, కిరణ్, రత్నం, జిల్లా పరిధిలోని ఎస్సైలు, పాత్రికేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు

## ఐదేళ్లుగా సామూహికంగా రంగుల పండుగ నిర్వహణ

## నిర్విరామంగా కొనసాగుతున్న అన్నదాన సేవా కార్యక్రమాలు

**బెల్లంపల్లి, మార్చి 25, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ భవన్ లో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు, వ్యవస్థాపకులు, సేవకులు, దాతలు, ప్రజలు అందరూ పాల్గొని హెూలీ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలుపుకొని పండగ నిర్వహించుకున్నార ఐదేళ్లుగా సామూహిక హెూలీ.ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి మాట్లాడుతూ, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాగిస్తూ అన్ని మతాలు, అన్ని జాతులకు అనుగుణంగా ఇటు పండుగ కార్యక్రమాలు, అటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ స్థాపించిన ఈ ఐదేళుగా సామూహిక హెూలీ సంబరాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ధర్మం... ఆధ్యాత్మికం...ట్రస్టు ద్వారా ప్రతిరోజు అన్నార్తులకు అన్నదానం పంపిణీ, ప్రతి మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు, బాలింతలకు, రోగులకు అన్నదాన కార్యక్రమాలు, భక్తి ప్రచార ధార్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ సభ్యులు, సేవకులు, ప్రజలు పాల్గొన్నారు. అన్నదాన సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం అవడానికి ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ ను 8106 550532 సంప్రదించగలరని బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు.



# ఘనంగా హెూలీ సంబరాలు



**నల్లబెల్లి మార్చ్ 25(జనం సాక్షి):** మండలంలోని అన్ని గ్రామాలలో హెూలీ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా యువత ఒకరిపై ఒకరు రంగులను పూసుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకురాలు

**బెల్లంపల్లి, మార్చి 25, (జనంసాక్షి)** :పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ కాకా మనుమడు గడ్డం వంశీకృష్ణకు రావాలని జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఉయ్యాల మల్లికాదేవి కాళేశ్వరం ఆలయంలో మొక్కుకున్నారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ గడ్డం వంశీకృష్ణకే కేటాయించడంతో సోమవారం కాళేశ్వరం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. త్రివేణి సంగమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తామని అన్నారు. ఆమె వెంట నెన్నెల మండల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఉన్నారు.



# ఘనంగా హెూలీ సంబరాలు

**భైంసా మార్చ్ 25 జనం సాక్షి** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని ఘనంగా హెూలీ సంబరాలు చేసుకున్నారు ఎమ్మెల్యే రామారావు పటేల్ నివాసంలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. పలువురు అభిమానులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో వచ్చి ఎమ్మెల్యే పటేల్ కు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పటేల్ మాట్లాడుతూ మూడోసారి ప్రధాని మోడీ ప్రధాని కావడం ఖాయమని, బిజెపి ప్రభుత్వం వల్లే దేశం అభివృద్ధి పథంలో ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు



# అంగరంగవైభవంగాబీరప్ప కళ్యాణం జరుపుతాము



**బచ్చన్నపేట మార్చి ( జనం సాక్షి)** వచ్చేనెల ఏప్రిల్ 29 తారీఖున బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో బీరప్ప పండుగ ఉంటుందని గ్రామ కురుమ సంఘం పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వచ్చే నెలలో బీరప్ప పండుగ కోసం జల్లి కడవలతో పాలు నీళ్లు నెయ్యి పోయించుట జరిగిందని అదేవిధంగా బీరప్ప కామరతి లగ్నం నిర్వహించడంతోపాటు లగ్న పత్రిక రాయడం జరిగిందని అన్నారు ఈ కళ్యాణం అంగరంగ వైభవంగా జరుపుతామని తెలిపారు. దీనికి అందరు కురుమ సభ్యులు అంగీకరించిన తర్వాతనే పెండ్లి నిర్ణయించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జక్కుల పెద్దమనిషి కనకయ్య.సిమ్మ నరసింహులు. కొల్లే మల్లయ్య. జక్కుల అయ్యాలం. రాజయ్య. ఎల్లయ్య. లక్ష్మణ్ పరశురాములు.గిరి. బీరయ్య. రాములు. ప్రశాంత్ తదితరులు ఉన్నారు

# రంగుల హెూలీ కేరింతల కేళి



**టేకుమట్ల.మార్చి25(జనంసాక్షి)** రంగుల హెూలీ కేరింతల కేలి సంబరాలను మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో చిన్నపిల్లలు యువకులు అనే వయోభేదం లేకుండా హెూలీ సంబరాలను మండల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.హెూలీ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట సాంప్రదాయ పద్ధతిలో రంగులు చల్లుకుంటూ కేరింతల కొడుతూ మహిళలు చిన్నపిల్లలు యువకులు అలైబాలై చేస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి కుమార్ గౌడ్, టేకుమట్ల మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్,తోట మహేందర్ ఎంబాడి రాజేందర్,వడ్నాల మహేందర్,గుణిగంటి మహేందర్,భూపతి విద్యాసాగర్,రావికంటి రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిత్య హెూమం పల్లకి సేవ దోపోత్సవం




**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 25 , ( జనం సాక్షి ) :** మండల కేంద్రంలోని గుట్టపై వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమ వారం ప్రధాన అర్చకులు రామానుజ చార్యులు ఆధ్వర్యంలో నిత్యహెూమం, బలిహరణం, పల్లకి సేవ, స్వామివారి ధోపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పల్లకిసేవ కార్యక్రమంలో దేవస్థాన ఉత్సాకమిటీ చైర్మన్ నీల నరసింహులు స్వయంగాపల్లకిమోశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అర్చకులు వేద మంత్రాల మధ్య ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అర్చకులు కలకోట రంగాచార్యులు, రామాను జాచార్యులు, జీడి కంటి వరుణాచార్యులు,తూప్రాన్ వెంకట శేషాచార్యులు, ఆరుట్ల మనుదీపాచార్యులు, శ్రీరంగం వెంకటనరసింహాచార్యులు,అమరావది రామ నరసింహచార్యులు,తిరుమలనాథ స్వామి దేవస్థానం చైర్మన్ నీల నరసింహులు ముదిరాజ్, వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య, డైరెక్టర్ల ఇంచార్జ్ బొజ్జ రాజు ముదిరా జ్, డైరెక్టర్లు ప్రతాపగిరి కుమారస్వామి, గట్టు రాజు, గట్టు రమ రమేష్, గుంటి నరేష్, గోనెల రాజేందర్, ముప్పిడి రాములు, పొన్న సత్యనారాయణ, మోటం రామకృష్ణ, భక్తులు గన్ను శ్రీనివాస్,యాద శ్రీనివాస్, కొలిపాక సతీష్, కుంభం నరేందర్, కుంభం మధు, రాజయ్య, తెల్లాకుల రామకృష్ణ, రాజశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు




**నూగూర్ వెంకటాపురం మార్చి 25(జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో చేయూత ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేయూత ఫౌండేషన్ కార్యాలయం యందు చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ఏర్పాటుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారు కుమార్ చేతుల మీదిగా ప్రారంభించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారు కుమార్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలనిచలివేంద్రం ఏర్పాటు చేశారని అన్నారు. చేయూత స్వచ్ఛంద సంస్థ చేసే కార్యక్రమాలు ఎంతో గొప్పవని ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు చేయాలని తమ సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిడెం శివ, మన్యం సునీల్, చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిడెం సాయి ప్రకాష్, చిడెం సాయి తేజ, మత్తినేని భాస్కర్ రావు, సాయి మెస్ ప్రొప్రైటర్ రంజిత్ కుమార్, అనపర్తి సర్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం గోదావరి నది హారతి



**మహదేవదేపూర్ మార్చి 25 (జనంసాక్షి).** దేవా దాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజున వేద పండితులు అర్చకులు కాలే శ్వరం గోదావరి నది కి హారతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది దేవస్థానం ఈవో అన్నారు.సోమవారం రోజున పౌర్ణమి పర్వదిన సందర్భంగా కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలతో గోదావరి నది వద్దకు వెళ్లి ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు అర్చకులు, స్వాములు గోదావరి నది హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ బుర్రి శ్రీనివాస్. సిబ్బంది. గ్రామస్తులు భక్తులు సేవాసమితి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా హెూలీ సంబరాలు



**మహదేవపూర్ మార్చి 25 (జనంసాక్షి )** సోమ వారం ఉదయం నుంచి హెూలీ పండుగ సంబరాలు మహదేవపూర్ మండల కేంద్రంలో వీధి వీధులలో పిల్లలు పెద్దలు స్నేహితు లుగా బృందాలుగా ఏర్పడి పాత డ్రెస్సులు వేసుకొని ఆడ మగ అనేతేడా లేకుండా అందరూ కలిసి తీరుక రంగులతో ఒకరిపై ఒకరు రంగులను చల్లుకుని హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడాల శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు కడర్ల నాగరాజు. సంతు చిట్టి . చేకూర్తేశంకర్ ఆకులశాంతి .వేన్నపు రెడ్డి సురేందర్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూలీ సంబరాలు



**మల్హార్, మార్చి 25(జనంసాక్షి)**ల కేంద్రమైన తాడిచెర్లతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా హెూలీ సంబరాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న ,పెద్ద,మహిళ,యువత ఉదయాన్నే ఒక్కరినొక్కరు రకరకాల రంగులు పూసుక న్నారు .అనం తరం నవ వసంతానికి స్వాగతం పలుకుతూ కేరింతలు కొట్టారు. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,యువత పాల్గొన్నారు.

# నకిలీ పోలీసు అరెస్ట్



**ఖానాపూర్ మార్చి 25 (జనంసాక్షి)**పోలీసు దుస్తులతో నకిలీ పోలీసుగా వ్యవ హరించి దొంగతనానికి పాల్పడ్డ కరీంనగర్ జిల్లాకు చెందిన రాజు అనే వ్యక్తిని సోమవారం కడం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కరీం నగర్ జిల్లా శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన రాజు గత కొంతకాలంగా చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ తిరుగుతున్నాడని తెలిపారు. దస్తురాబాద్ మండలంలోని మొర్రిగూడ గ్రామానికి చుట్టం చూపుగా వచ్చాడని అక్కడ ఒక పెన్ డ్రైవ్ దొంగిలించి కొండుకూరు ప్రాంతంలో సెల్ఫోన్ దొంగలి స్తున్న క్రమంలో స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. రాజును అదుపులోకి తీసుకొని కేసు నమో దు చేసి రిమాండ్ కు ఎస్ఐ వివరి ంచారు.

# నెన్నెలలో పిచ్చికుక్క స్వైరవిహారం

**బెల్లంపల్లి, మార్చి 25, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో సోమవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. కనబడ్డ వారినల్ల కరవబోయింది. నెన్నెల మండల కేంద్రంలోని జంగిలి కైలాస్ అనే వ్యక్తిని గాయ పరచడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. మండల కేంద్రంలో నెల రోజుల వ్యవదిలో ఎనిమిది మందిని కరిచింది. పిచ్చికుక్క స్వైర విహారం చేసినా అధికారులు పట్టిం చుకోకపోవడంతో పిచ్చికుక్కల బెడద తీవ్రంగా ఉంది. ఇప్పటికైనా ఉన్నతధి కా రులు స్పందించి పిచ్చికుక్కల బెడద నివారించాలని మండల వాసులు కోరుతున్నారు.



# ఘనంగా హెూలీ పండుగ వేడుకలు



**స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 25 , ( జనం సాక్షి ) :**మండల కేంద్రంతో పాటు,అన్నిగ్రామాల్లో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు వివిధ రకాల రంగులు చల్లుకుంటూ హెూలీ సంబరాల్లో పాల్గొ ని హెూలీ శుభాకాంక్షలు తెలుపు కున్నా రు. స్నేహ భావం పెంపొందించుకోవడానికి హెూలీ జరుపుకుంటు న్నారని ప్రజలు చెప్పు కుంటున్నారు. హెూలీ పండుగ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ ముస్కు రాజు తోపాటు పోలీసులు హెూలీవేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రాజు ప్రజలందరికీ హెూలీ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు, ఏఎస్ఐ రాజమౌళి,గన్మెన్ కుమార్ స్వామి,పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఉత్తమ ట్రైనర్ కు ఎంపిక అయిన బి ప్రవీణ్

## గంప నాగేశ్వర రావు చేతుల మీదుగా ప్రశంస పత్రం




**ముదోల్,మార్చ్ 25 (జనంసాక్షి)** ఇంపాక్ట్ ఫౌండేషన్ చైర్మన్ గంప నాగేశ్వర రావు నిర్వహిస్తున్న ఇంటికో స్పీకర్ ఊరిలో ట్రైనర్ అనే నినాదం లో భాగంగా ట్రైన్ థా ట్రైనర్ వర్క్ షాప్ మినర్వా గ్రాండ్ హెూటల్ సికింద్రాబాద్ లో రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు,స్ఫూర్తి ఇంఛార్జి శ్యాం రాథోడ్ పర్యవేక్షణలో ట్రైనింగ్ నిర్వహించగా ఇందులో 40 మంది ట్రైనింగ్ తీసుకోగా బోరేగాం గ్రామానికి చెందిన బి.ప్రవీణ్ ఆన్లైన్ లో నలభై రోజులు ట్రైనింగ్ తీసుకోగా ఉత్తమ ట్రైనర్ గా ఏంపిక అయ్యారు. ఈ సందర్బంగా ప్రవీణ్ మాట్లాడుతూ నేటి యువత కి ,విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సులు యేర్పాటు చేస్తాను అని చెడు దారిలో పోనివ్వకుండా సక్రమమైన మార్గంలో ప్రయాణం చేస్తే భారతం దేశం ఒక్క ఉన్నత మైన దేశంగా అభివృద్ధి చేసందుతుంది అని వారి వారి పెట్టుకున్న లక్ష్య సాధన చేసుకోవడం లో నేను కూడా తోడ్పడుతను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ చైర్మన్ గంప నాగేశ్వర రావు,స్ఫూర్తి ఇంఛార్జి శ్యాం రాథోడ్, ఈ బ్యాచ్ ఇంఛార్జి రవి కుమార్, మెంటార్ వాడేకర్ లక్ష్మన్ మిగతా ట్రైనర్ తదితరులు అందరూ పాల్గొన్నారు.

# సంబురంగా హెూలీ వేడుకలు



**పెద్దవంగర మర్చి 25(జనం సాక్షి )**సంబురంగా హెూలీ వేడుకలు సోమవారం మండలంలోని ఆయా గ్రామాలలో హెూలీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా వీధులలోకి వచ్చి రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మతసామరస్యాలకు అతీతంగా రంగులు పూసుకుని హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుందూరు మదనమోహన్ రెడ్డి,వేముల వెంకన్న, దుంపల శ్యామ్,దుంపల సమ్మయ్య, కుమారస్వామి, సమ్మయ్య,చింతల భాస్కర్, రాము, రావుల సత్యనారాయణ, దుర్గయ్య,సోమ నరసయ్య,సతీష్,తదితరులు పాల్గొన్నారు.